జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :332 పేజీలు 8 వెల : 5 బుధవారం 20 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

**సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష**

**గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి**

**ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది**

**మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సిఎం చంద్రబాబు**

అమరావతి: పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని



కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది

రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷-టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు’ అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు**

**విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

విశాఖపట్నం: వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు.



2లో..

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

**రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి**

**బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



2లో..

## నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

**కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు**

# ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

అమరావతి: ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.



ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి.

> “అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి.

అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు” అని హోం మంత్రి అన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి



**హైకోర్టులో కేసీఆర్ పిటిషన్**

హైదబాద్: కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 14.03.2024న జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందు కొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే.

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి



హైదరాబాద్‌తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు



**హైదరాబాద్‌లో మరో దుర్ఘటన**

**వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్**

**హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం**

హైదరాబాద్: హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ -టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఉరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది.

ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

**కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు**

హైదరాబాద్:నగరంలో రెండు రోజుల వ్యవధిలో వరస విద్యుత్ ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అయ్యింది. రామంతపూర్, పాతబస్తీలోని బండ్లగూడలో విద్యుత్ ప్రమాదాల

కారణంగా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల ప్రకారం.. మంగళవారం పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు కరెంటు స్తంభాలకు ఏర్పాటు-చేసిన కేబుల్ వైర్లను, సెటప్ బాక్స్ లను తొలగించారు. వీటితోపాటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా కరెంటు- స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగిస్తున్నామని డిఇ లింగయ్య గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో ఎడిఇ విజయ్ కుమార్ రెడ్డి, ఎఇ హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రసింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు-ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు-ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు-వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు-చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఇండియా కూటమి పోటీ అభ్యర్థి



న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# కేంద్రం యూరియా రాజకీయం !




యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి.

యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఏ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్ట డంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు-చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఇక నేరమే.. గేమింగ్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం!



దిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో పెచ్చరిల్లుతున్నాయి. ఈ యాప్స్‌కు బానిసలై కొందరు అప్పుల ఊబిలో చిక్కుకోగా.. మరికొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయినప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

క్యాబినెట్ కీలక నిర్ణయాలు

రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం

రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్

# భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి



భద్రాచలం: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు- వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.

# చెత్త పన్ను వసూలు విచారణలో కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేయించాలి :



## ఇతర శాఖల అధికారులచే విచారణ చేయించాలి :

## వామపక్ష పార్టీ ల డిమాండ్

కడప (బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి

కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త పన్ను వసూలు పై విచారణ లో భాగంగా ఫీల్డ్ స్థాయి నుండి సాక్ష్యాలు సేకరించి, వాటిపై మునిసిపల్ కార్యాలయం నందు కొందరు మునిసిపల్ అధికారులతో విచారణ లో భాగంగా,ఒక కమిటీ ఏర్పాటు చేయగా, అందులో మేనేజర్ కమిటీ లో వుండి, అధికార దుర్వినియోగం చేసి, కొన్ని సాక్ష్యాలు తారుమారు చేసి, తన వర్గం, తనకు అనుకూలమయినవారిని తప్పించారని జరుగుతున్న ప్రచారం పై విచారణ చేసి, సాక్ష్యలు తారు మారు విషయం లో పాల్గొన్న మునిసిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంకన్న లు డిమాండ్ చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ చేయించాలని కోరుతూ సోమవారం కడప కలెక్టరేట్ నందు జరిగిన పబ్లిక్ డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు కి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..........

కడప నగరంలో ముఖ్యంగా నార్త్ జోన్, విభాగంలో అత్యధిక కమర్షియల్ విభాగం వుందని, నార్త్ జోన్ నందు ఒక అడిషనల్ వర్కర్ విక్రమ్ ను తొలగించారని, కమర్షియల్ లో చెత్త పన్ను వసూలు చేసారని అతని పై చర్యలు తీసుకున్నారని, అయితే ఒక అడిషనల్ వర్కర్ నార్త్ జోన్ నందు చెత్త పన్ను వసూలు చేస్తూ, ఎవరికి ఇచ్చారు,అందులో నార్త్ జోన్ ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ సుబ్బయ్య గారి పై, మరియు ఇంచార్జి ఎస్ ఎస్ లక్ష్మి నారాయణ గారి పాత్రలపై ఎందుకు విచారణ చేయలేదని వారు వాపోయారు.మరియు అడిషనల్ వర్కర్ ను మాత్రమే ఎందుకు బలి చేశారని, నార్త్ జోన్ లో అడిషనల్ వర్కర్ దళిత ఉద్యోగి అని అతన్ని మాత్రమే బలి చేయడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.ముఖ్యంగా 29 వ డివిజన్ హార్ట్ అఫ్ ది నార్త్ జోన్, అయితే అక్కడ ఒక రిటైర్డ్ %ఖూాజూూ% ఉద్యోగి చెత్త పన్ను వసూలు విషయం ప్రచారంలో వున్నప్పటికి, ఆ అంశం పై ఎందుకు విచారణ చేయలేదని, అక్కడ శానిటరీ సెక్రటరీ, భాద్యులు కాదా? సెక్రటరీ కి తెలియకుండా ఇంకెవరైనా పై అధికారుల పాత్ర ఉన్నదా? లేదా అని నిగ్గు తేల్చాలని అని వారు కోరారు. అలాగే 30 వ డివిజన్ నందు జరిగిన చెత్త పన్ను వసూలులో కేవలం దళిత ఉద్యోగులు అయినా సెక్రెటరీ, మేస్త్రీ లపై చర్యలు తీసుకున్నారని, అయితే వై. శ్రీనివాసులు అనే సెక్రటరీ పై చర్యలు ఎందుకు లేవని,2024 జులై, ఆగష్టు, సెప్టెంబర్ అక్టోబర్ మరియు మే 2025 నెలల్లో క్లాప్ యూజర్ చార్జీల పేరిట మునిసిపల్ కార్పొరేషన్ నకు డబ్బులు కట్టినట్లు ఆధారాలు వున్నాయి, అయితే అతని పై చర్యలు ఎందుకు తీసుకోలేదని వారు ప్రశ్నించారు.ఇతని విషయం లో మేనేజర్ స్థాయి ఉద్యోగి చక్రం తిప్పారు అనే ప్రచారం జరుగుతుందని,ఇతన్ని రక్షించడానికి దళిత ఉద్యోగులను బలి చేశారని వారు వాపోయారు. శ్రీనివాసులు అనే సెక్రటరీ 31/5/25 నాడు 18500/- రూపాయలు క్లాప్ యూజర్ చార్జెస్ రూపంలో కట్టారు, ఒక రోజులోనే అంతా రాబాట్టారా? లేక నెల మొత్తం రాబట్టి కొంత డబ్బు కట్టినారా? అనే కోణం లో ఎందుకు విచారణ లేదని వారు వాపోయారు. %%. శ్రీనివాసులు అనే సెక్రటరి చాలాసార్లు 2019 నుండి 2025 వరకు మధ్యలో ఎదో ఒక కారణం తో సుమారు 5 నుండి 6 మార్లు అనుమతి లేకుండా వెళ్లి పోవడం సస్పెండ్ కావడం జరిగిందని,అయితే అప్పటి జాయింట్ కలెక్టర్ ద్వారాఒక సంవత్సరకాలం సస్పెండ్ అయినా, కార్పొరేషన్ కమిషనర్ వారు పలుదపాల సస్పెండ్ చేసిన అయన పేరు మాత్రం రోస్టర్ మెరిట్ లిస్ట్ లో ఉంటుందని, సస్పెండ్ కు ముందు అదే డివిజన్లో పనిచేస్తారని, సస్పెండ్ తర్వాత అదే డివిజన్లో పని చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత మేనేజర్ గా వున్న వారు, ఇదివరకే సచివాలయం సెక్షన్ నందు పని చేసినప్పుటి నుండి శ్రీనివాసులు అనే కార్యదర్శి కి సహకరిస్తూ, అతని జాయింట్ కలెక్టర్ గారు చేసిన సస్పెండ్ కాలాన్ని కూడా సర్వీస్ రిజిస్టర్ నందు పొందు పరచకపోవడం పై వున్న ప్రచారం, అనుమానాల పై విచారణ చేసి, సంబందించిన అధికార దుర్వినియోగం చేసిన వారిపై, చర్యలు తీసుకోవాలని,

జిల్లా కలెక్టర్ గారు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగే అన్ని అంశాలు పరిశీలించి, నార్త్ జోన్ నందు జరిగిన చెత్త పన్ను వసూలు విషయంలో మరియు అడిషనల్ వర్కర్ కలెక్షన్ చేసిన విషయం లో, మరియు 29 లో %ఖుజూాఎశీం% రిటైర్డ్ ఉద్యోగి చెత్త పన్ను వసూలు చేశారనే ప్రచారం లో వున్న అంశాలపై అక్కడి ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగసుబ్బయ్య గారు, ఇంచార్జి %బూౌ%లక్ష్మి నారాయణ గార్ల పాత్రలపై విచారణ చేసి, విచారణ అనుగుణంగా అవసరం అయిన చర్యలు తీసుకోవాలని, మరియు అక్కడి నుండి సేకరించిన సాక్ష్యాలు తారు మారు చేసిన విషయంలో జరుగుతున్న ప్రచారం లో భాగంగా కమిటీ లో వున్న మేనేజర్ స్థాయి అధికారి పాత్ర పై, మరియు క్లాప్ విషయం లో 30 వ డివిజన్ నందు శ్రీనివాసులు సెక్రటరీ పాత్ర పైనా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, ఓబయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు

# దుగరాజపట్నం పోర్టుతోపాటు షిప్ బిల్డింగ్ యూనిట్ అభివృద్ధి చేయండి

**కేంద్ర ఓడరేవులు, జలరవాణాశాఖల మంత్రి సర్బానందతో లోకేష్ భేటీ**

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనవాల్ తో మంత్రి నారా లోకేష్ నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద హామీ ఇచ్చిన దుగ్గిరాజపట్నం ఓడరేవును వేగవంతం చేయండి. దుగరాజపట్నం నౌకానిర్మాణం, ఓడరేవు క్లస్టర్ అభివృద్ధి కోసం గుర్తించారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు 2వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతు కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పోర్టు అనుబంధరంగాల్లో రూ.26వేల కోట్ల పెట్టుబడులు, 5వేల ప్రత్యక్ష, 30వేల పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. దీనిద్వారా నెల్లూరు జల్లా ఆర్థివృద్ధిని పెంచుతుంది. దుగరాజపట్నం పోర్టుకు రాష్ట్ర ఈక్విటీగా భూమిని ఇప్పటికే సేకరించి ఇచ్చాం, ఎస్ పివి మోడల్ లో ప్రపంచస్థాయి భాగస్వాములను ఆకర్షించి పారిశ్రామిక కారిడార్లతో అనుసంధానించాలన్నది ఎపి ప్రభుత్వ లక్ష్యం. సాగర్ మాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో రూ.1.14లక్షల కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ యాంకరేజి పోర్టుల్లో వార్ఫ్ లు, స్లిప్ వేల అప్ గ్రేడ్, జీవవైవిధ్యం కోసం రూ.200 కోట్లు మంజూరు చేయండి. గోదావరి %-% కృష్ణానదులపై కొత్త జలరవాణా మార్గాలు, కార్గో టెర్మినల్స్, ఫ్లోటింగ్ జెట్టీల అభివృద్ధికి రూ.127.5 కోట్లు మంజూరు చేయండి. పోర్టుల్లో రవాణా కార్యకలాపాల అభివృద్ధికి ఆయా పోర్టులకు అనుసంధానంగా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. రివర్ టూరిజంను ప్రోత్సహించడంలో భాగంగా అమరావతి-విజయవాడ స్ట్రెచ్ తో సహా పట్టణ జలమార్గాలను అభివృద్ధి చేయాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. పిపిపి మోడల్ లో చేపట్టే ఈ ప్రాజెక్టుల వల్ల రోడ్ల రద్దీని తగ్గించడమేగాక సరుకును జలమార్గాలకు మోడల్ షిఫ్ట్ ను సులభతరం చేస్తాయి. ఎపిలోని తీరప్రాంతంలో పోర్టు ఆధారిత అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, గ్లోబల్ కాంపిటీటివ్ నెస్ పై దృష్టిసారించాం, ఎపిలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చే ఈ ప్రాజెక్టులకు కేంద్రం సహాయం అందించడంతోపాటు అనుమతలు మంజూరు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు.

# బూర్జ అరకులోయ మండలంలో విలీనం చేయాలి

/అరకులోయ ఉదయం న్యూస్/




అరకులోయ నియోజకవర్గం. బూర్జ హుకుంపేట మండలం నుంచి అరకులోయ మండలంలో విలీనం చేయాలని బూర్జ గ్రామస్తులు వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు డిమాండ్ చేశారు వార్డు సభ్యులు భాస్కర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ బూర్జ హుకుంపేట మండలం నుంచి అరకు లోయ మండలంలో విలీనం చేయాలని వినతిని ప్రభుత్వం తమ గోడును అంగీకరించాలన్నారు బూర్జకి హుకుంపేట మండలానికి 30 నుంచి 40 కిలోమీటర్లు దూరం ఉండటంతో తీవ్ర వ్యయాప్రాయాసలకూర్చాల్సి వస్తుందని బూర్జ అరకులోయ మండలం కేవలం 15 కిలోమీటర్లు దూరం మాత్రమే ఉండటంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు అంశాలన్నిటిని పరిగణలోకి తీసుకొని బూర్జ హుకుంపేట మండలం నుంచి అరకులోయ మండలంలో విలీనం చేయాలని వార్డు సభ్యుడు భాస్కరరావు గ్రామస్తులు చిన్న బాబు మోహన్ రావు రామమూర్తి సొమ్ము ర రామకృష్ణ.హరి.మూర్తి.నిన్ను. మజ్జి వెంకటస్వామి.శంకర్. జానుబాబు..భీమరాజు. తదితరులు పాల్గొన్నారు

# ఒంగోలులో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## దేవనకొండలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

ఉదయం న్యూస్,:దేవనకొండ ఆగస్టు 19



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక దేవనకొండ సీపీఐ కార్యాలయం నందు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల పోస్టర్ లను సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు వి.రాజశేఖర్, కృష్ణ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23వ తేదీన వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ బహిరంగ సభకు సభాధ్యక్షులు కే. రామకృష్ణ, ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కూన%శీ%నేని. సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ. నాగేశ్వరరావు ,జెవి. సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు, నూతన పరిశ్రమలు, వెనుకబడిన ప్రాంతాలు రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ , రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ, రైతాంగ, కార్మిక, మహిళ సమస్యలపై చర్చించి భవిష్య ఉద్యమాలకు రూపకల్పన చేయబోతున్నట్లు వారు తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, ప్రైవేటీకరణను ప్రోత్సహించడం, రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం అవుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రికి రాజధాని నిర్మాణం,పోలవరం ప్రాజెక్టులపై ఉన్నటువంటి శ్రద్ధ వెనుక ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయడం జిల్లా ప్రజలను మోసం చేయడమే రాష్ట్ర మహాసభల అనంతరం కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం,నూతన పరిశ్రమల స్థాపన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. సిపిఐ మండల నాయకులు కండప్ప, వీరాంజి భాస్కర్ రామాంజనేయులు భాష కేశన్న టైలర్ రామంజి మా దేవా మహేష్ హనుమంతుడు రఫీ శంకర్ కోదండ నాగరాజు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులచే ఘనమైన సన్మానం.

ఉదయం న్యూస్ వనపర్తి




వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో ఉదయం జోరు వర్షంలో అందరూ కలిసికట్టుగా సతీష్ యాదవ్ ఇంటికి వచ్చి సభ్యులు ఆనందంతో అధ్యక్షుడికి ఘనమైన సన్మానం చేశారు.

సన్మానం తర్వాత ప్రజలకు సతీష్ యాదవ్ సందేశం ఇస్తూ, 2004 సంవత్సరంలో మేము, కొందరి ఫ్రెండ్స్ సొంతంగా ఫ్రెండ్స్ ఫర్ యూ అంటూ స్వచ్ఛందంగా పేద పిల్లలకు స్కూల్ పుస్తకాలు బ్యాగులు మరియు ఖర్చులకు ఇస్తూ సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చామని ఆ తరువాత 2014లో కౌన్సిలర్ గా ప్రజలకు సేవ చేస్తూ ఇంకుడు గుంతలు తవ్వించడం హరితహారం లో మొక్కలు నాటడం పేద పిల్లలను చదివించడం చేసాము. ఆ తరువాత కరోనా సమయంలో కార్మికులకు భోజనాలు పెట్టించడం వారికి సరుకులు ఇవ్వడం వంటి సేవా కార్యక్రమాలు చేశాము.అప్పుడే పుట్టింది అఖిలపక్ష ఐక్యవేదిక ఆ వేదిక ద్వారా వనపర్తి లో ప్రజల ఆస్తులు ఎలాంటివి అన్యాక్రాంతం కాకుండా వారి సమస్యలపై గల మెత్తుతూ, పోరాడుతూ వస్తున్నాము. ఇవి గమనించిన పలు స్వచ్ఛంద సంస్థలు మాకు ఈ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. దీనికి కారణమైన మమ్మల్ని ప్రోత్సహించిన పత్రికా విలేకరులకు, ప్రజలకు మేధావులకు కుల సంఘాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ క్షణం నుండి మాపై ప్రజలు పెద్ద బాధ్యత పెట్టినట్లుగా భావిస్తున్నాము. ఇకనుండి ఆవేశంతో కాకుండా ఆలోచనతో మీ సేవకై ముందుంటామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో టీ.జే.ఎస్ నుండి ఖాదర్ బాషా, సిపిఐ నుండి రమేష్, ఎమ్మార్పీఎస్ నుండి కొమ్ము చెన్నకేశవులు, కాంగ్రెస్ వెంకటేశ్వర్లు, టి.డి.పి కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, టి,ఆర్,ఎస్ నుండి బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, కురుమూర్తి, నాగరాజు,నాగరాజు, రమేష్ రవి, నాగరాజు, సురేష్ యాదవ్, సాయి ప్రసాద్, ఎన్ రవి, పి నాగరాజు, ఏ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

# దుగరాజపట్నం పోర్టుతోపాటు షిప్ బిల్డింగ్ యూనిట్ అభివృద్ధి చేయండి

**కేంద్ర ఓడరేవులు, జలరవాణాశాఖల మంత్రి సర్బానందతో లోకేష్ భేటీ**

ఉదయం న్యూస్,:దేవనకొండ ఆగస్టు 19



న్యూఢిల్లీ: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనవాల్ తో మంత్రి నారా లోకేష్ నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద హామీ ఇచ్చిన దుగ్గిరాజపట్నం ఓడరేవును వేగవంతం చేయండి. దుగరాజపట్నం నౌకానిర్మాణం, ఓడరేవు క్లస్టర్ అభివృద్ధి కోసం గుర్తించారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు 2వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతు కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పోర్టు అనుబంధరంగాల్లో రూ.26వేల కోట్ల పెట్టుబడులు, 5వేల ప్రత్యక్ష, 30వేల పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. దీనిద్వారా నెల్లూరు జల్లా ఆర్థివృద్ధిని పెంచుతుంది. దుగరాజపట్నం పోర్టుకు రాష్ట్ర ఈక్విటీగా భూమిని ఇప్పటికే సేకరించి ఇచ్చాం, ఎస్ పివి మోడల్ లో ప్రపంచస్థాయి భాగస్వాములను ఆకర్షించి పారిశ్రామిక కారిడార్లతో అనుసంధానించాలన్నది ఎపి ప్రభుత్వ లక్ష్యం. సాగర్ మాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో రూ.1.14లక్షల కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. రామాయపట్నం, మచిలీపట్నం, మూల పేట, కాకినాడ యాంకరేజి పోర్టుల్లో వార్ఫ్ లు, స్లిప్ వేల అప్ గ్రేడ్, జీవవైవిధ్యం కోసం రూ.200 కోట్లు మంజూరు చేయండి. గోదావరి %-% కృష్ణానదులపై కొత్త జలరవాణా మార్గాలు, కార్గో టెర్మినల్స్, ఫ్లోటింగ్ జెట్టీల అభివృద్ధికి రూ.127.5 కోట్లు మంజూరు చేయండి. పోర్టుల్లో రవాణా కార్యకలాపాల అభివృద్ధికి ఆయా పోర్టులకు అనుసంధానంగా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. రివర్ టూరిజంను ప్రోత్సహించడంలో భాగంగా అమరావతి-విజయవాడ స్ట్రెచ్ తో సహా పట్టణ జలమార్గాలను అభివృద్ధి చేయాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. పిపిపి మోడల్ లో చేపటే ఈ ప్రాజెక్టుల వల్ల రోడ్ల రద్దీని తగ్గించడమేగాక సరుకును జలమార్గాలకు మోడల్ షిఫ్ట్ ను సులభతరం చేస్తాయి. ఎపిలోని తీరప్రాంతంలో పోర్టు ఆధారిత అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, గ్లోబల్ కాంపిటీటివ్ నెస్ పై దృష్టిసారించాం, ఎపిలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చే ఈ ప్రాజెక్టులకు కేంద్రం సహాయం అందించడంతోపాటు అనుమతలు మంజూరు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు.

# కిసాన్ సభ కార్డు వల్ల రైతులకు ఉపయోగాలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిసాన్ సభ కార్డు వల్ల ఎన్నో ఉపయోగాలని వ్యవసాయ లావాదేవీలకు ఇది ఒక గొప్ప వేదికని ఆదినారాయణ తెలిపారు, రైతులకు గల ఉపయోగాలు రైతు తాను పండించిన పంటను మార్కెట్ వెళ్లకుండా ఇంటి దగ్గర నుండి అమ్ముకోవచ్చు. రైతు తాను పండించిన పంటను ఆన్లైన్లో పెట్టుకొని అమ్ముకోవచ్చు. రైతులకు ఈ కార్డు వల్ల రవాణా సేవలో తక్కువ ధరకు పొందవచ్చు.ఈ కార్డు వల్ల మధ్య వ్యక్తులు దళాలు లేకుండా మండి డీలర్ తో నేరుగా సంప్రదించవచ్చు.కిసాన్ సభ కార్డు వల్ల రైతు పండించిన పంటకు ధర కేటాయించి ఆన్లైన్లో పెట్టుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మార్కెట్ రేట్లు కాకుండా ఇతర రాష్ట్రంలో ఉన్న రేట్లు తెలుసుకోవచ్చు. రాబోయే రోజుల్లో కిషన్ సభ కార్డు ద్వారా రైతులకు సబ్సిడీ పొందే అవకాశం ఉంటుంది. ఉదాహరణ:- విత్తనాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లపై ఈ కార్డు వల్ల రైతులు మండి డీలర్లు ట్రాన్స్పోర్ట్ లో ట్రక్కులు అందరూ ఒకే ట్రాక్ పై ఉండటం జరుగుతుందన్నారు. రైతులు మార్కెట్ వల్ల ఇబ్బంది పడకుండా ఈ కార్డు వల్ల అన్ని సౌకర్యాలు పొందవచ్చు. వ్యవసాయాన్ని సులభతరం మరియు లాభాదాయకంగా మార్చింది కిసాన్ సభ కార్డుతో కొత్త పద్ధతులు మెరుగైన వ్యవసాయం మరియు సరైన సమాచారం తెలుసుకోవచ్చు.

కిసాన్ కార్డు కొరకు బ్రహ్మంగారిమఠం మండల కోఆర్డినేటర్ ఆదినారాయణ ను సంప్రదించగలరు. క్రింద కనపరచిన సెల్ నెంబర్:9676610535సంప్రదించగలరు.

# మీకు బెయిల్ ఇవ్వలేం: మిథున్ రెడ్డికి కోర్టు షాక్..

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారంలో ఏ-4గా ఉన్న రాజంపేట ఎంపీ, వైసీపీ కీలక నాయకుడు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఆయనతోపాటు.. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ సంస్థ ఆడిటర్ బాలాజీ గోవిందప్పలు విజయవాడ జైల్లో ఉన్నారు. అయితే.. వీరు తమకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ.. విజయవాడలోని ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు సార్లు విచారణ కూడా జరిగింది. వారికి బెయిల్ ఇవ్వరాదని.. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు కోర్టుకు విన్నవించారు. దీనికి సంబంధించి జరిగిన అన్ని విచారణల్లోనూ సిట్ అధికారులు బలమైన ఆధారాలను చూపించారు. అంతేకాదు.. మద్యం స్కాంలో మిథున్ రెడ్డి నగదును తరలించడంలోనూ.. స్కాంకు రూపకల్పన చేయడంలోనూ పాలుపంచుకున్నారని.. ఈ క్రమంలో ఆయనకు చెందిన కంపెనీకి రూ.5 కోట్లు వచ్చాయని.. తెలివిగా వాటిని తిరిగి ఇచ్చేశారని కూడా గత వాదనల్లో వినిపించారు. ఇక, మాజీ ఐఏఎస్ ధనుంజయరెడ్డి కూడా ఈ స్కాంలో కీలక రోల్ పోషించారని తెలిపారు. మద్యం కుంభకోణానికి రూపకల్పన చేసిన వారిలో ఆయన కూడా ఉన్నారని చెప్పారు. అలాగే.. మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్.. అనేక సందర్భాల్లో జరిగిన చర్చల్లో పాలు పంచుకున్నారని తెలిపారు. ఇక, ఆడిటర్ గోవిందప్ప.. మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన నిధులను ఎలా మళ్లించాలి? ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి? అనే విషయాలపై సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు.. 150 కోట్లను దారిమళ్లించారని సిట్ అధికారులు కోర్టుకు వివరించా రు. ఇక, పిటిషనర్ల తరఫున న్యాయవాదులు మాత్రం అసలు తమ వారికి ఎలాంటి ప్రమేయం లేదని.. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎంపీకి అసలు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకునే అవకాశం లేదని కూడా పేర్కొన్నారు. మొత్తంగా ఇరు పక్షాల వాదనలు నమోదు చేసుకున్న కోర్టు.. తాజాగా తీర్పు వెలువరించింది. సిట్ అధికారులు(ప్రాసిక్యూషన్) ఇచ్చిన వివరాలు.. దాఖలుచేసిన రెండు చార్జిషీట్లలో నిందితులు తప్పు చేశారన్న విషయం స్పష్టంగా ఉందని.. బలమైన ఆధారాలు కూడా ఉన్నాయని ఏసీబీ కోర్టు తాజాగా వ్యాఖ్యానించింది. బెయిల్ పొందేందుకు.. ఈ నలుగురిలో ఎవరూ అర్హులు కారని పేర్కొంది. ఎంపి అయినా.. రాష్ట్రానికి చెందిన వారేనని.. గతంలో అనేక కేసులు కూడా ఉన్నాయని అభిప్రాయపడిన కోర్టు.. బెయిల్ ఇవ్వలేమని పేర్కొంటూ.. పిటిషన్లపై విచారణను ముగించింది. దీంతో పై నలుగురు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని వారి తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

/అరకులోయ ఉదయం న్యూస్ /



అరకులోయ మండలం సుంకర మెట్ట పంచాయితీ సంఘంవలస గ్రామంలో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి సంఘం వలస గ్రామ రహదారిపై కరెంట్ స్తంభాలు ఎప్పుడైనా కింద పడిపోయేందుకు సిద్ధంగా ఉంది అసలే వర్షాకాలం వాన నీటికి భూమి మెత్తపడటంతో స్తంభం పొంగిపోయింది గ్రామానికి చెందిన పశువులు మేతకు వస్తున్నాయి గత కొద్ది నెలలుగా ఇక్కడ విద్యుత్ స్తంభాలు వంగిపోయింది విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు అని స్థానికులు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వంగిపోయిన విద్య స్తంభాలు సరిచేయాలని గ్రామస్తులు స్థానికులు కోరుతున్నారు

# మానవతా సేవలు అత్యద్భుతం

రాయచోటి ,ఆగస్టు 19:
(ఉదయం ప్రతినిధి)




ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాల ఉండాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని రాయచోటి అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్ పేర్కొన్నారు.

మంగళవారం రాయచోటి పట్టణంలో మానవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి.మానవతా శాంతి ర్యాలీలో పాల్గొని ర్యాలీని ప్రారంభించిన అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్, డిప్యూటీ తహసిల్దార్ వంశీ రెడ్డి, రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రెడ్డన్న తెలిపారు.మానవతా సేవలు అత్యద్భుతమని,ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాలని కోరారు అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్ డిప్యూటీ తహసిల్దార్ వంశీ రెడ్డి రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రెడ్డన్నలు. మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలో మానవతా సంస్థ చైర్మన్ అరమటి శివగంగ రెడ్డి అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్దా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఎస్ఐ విష్ణువర్ధన్.ఈ ర్యాలీలో మానవత కుటుంబ సభ్యులు, ప్రతిభ జూనియర్ కళాశాల యాజమాన్యం, ఆధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం,బస్టాండ్ కూడలి, కంసల్ వీధి, ఠాణా సర్కిల్ నేతాజీ కోడలి వరకు కొనసాగింది. నేతాజీ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి మానవతా సంస్థ యొక్క ఉద్దేశాలు అమలు చేసే ఆశయాలు తదితర అంశాలు వివరిస్తూ ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఆపదలలో ఉన్నవారికి మానవత సంస్థ వారు సహృదయంతో సేవలు అందించుచుండడం అభినందనియమన్నారు. శాంతి రథం,అంబులెన్స్, బాడీ ఫ్రెజర్ బాక్స్ ల తో పాటు విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం,విద్యలో రాణించేలా వారిని ప్రోత్సహించడం, పర్యావరణాన్ని పరీక్షించేలా మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టడం,ఉచిత వైద్యశిభిరాలు వంటి సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్న సేవా సంస్థ మానవతా సంస్థే అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 15 నుండి 22 వరకు మానవ సంస్థ వారు రాష్ట్ర వ్యాప్తంగా శాంతి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు రాయచోటి పట్టణంలో మానవత సంస్థ కుటుంబ సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులచే పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి కృష్ణమోహన్, అర్బన్ సి ఐ వెంకటాచలపతి, ట్రాఫిక్ సి కులాయప్ప ఆధ్వర్యంలో ఎస్ఐలు జహీర్, విష్ణువర్ధన్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి లు.ఈ ర్యాలీలో మున్సిపల్. డీఈ విజయ్ కుమార్,గౌరవ సలహాదారులు వెంకటరమణ,మానవత ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామి రెడ్డి,ఉపాధ్యక్షులు మురళి మోహన్,మేకల శివా రెడ్డి, బీఏ నాగయ్య,రామచంద్ర రెడ్డి,మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా, బోజనపు శివరామకృష్ణ,హరినాథ్ రెడ్డి,నరసింహ రెడ్డి, బసిరెడ్డి,రత్నం,పోలంరెడ్డి విల్వపతి రెడ్డి తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.రాయచోటి పట్టణంలో శాంతి ర్యాలీ చేస్తున్న మానవతా స్వచ్ఛంద కార్యకర్తలు

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మహా గురుకులంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు:- సిపిఐ

## నాసిరకమైన పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి:-

## సిపిఐ మండల కార్యదర్శి పెదుల్లపల్లి ప్రభాకర్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




బ్రహ్మంగారి మఠం మండలంలోని తోట్లపల్లి మహా గురుకులంలో విద్యార్థుల ఉంటున్న వసతిగృహం చుట్టూ ఉన్న మురికిని తొలగించటంలో అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం గురుకుల పాఠశాలను సిపిఐ బృందం పరిశీలించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......,. విద్యార్థుల వసతి గృహము నిర్మాణంలో నాసిరకమైన సిపివిసి నాసిరకమైన ప్లాస్టిక్ పైపులు అమర్చి అవి పూర్తిస్థాయిలో భూమిలో పూడ్చకుండా బయటే ఆమర్చినారని మరుగుదొడ్డి పైపు ప్రహరీ గోడ అవతలి వైపు వేయకుండా లోపలివైపే చెక్ డాం కీ కనెక్ట్ చేశారని ఆ కనెక్టింగ్ పైపులు భూమిలో పూడ్చకపోవడంతో ఎవరైనా రాయి వేస్తే పగిలేటట్లు ఉన్నాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించారని, అదేవిధంగా విద్యార్థుల స్నానం చేసిన నీరు బయటకు వెళ్లకుండా విద్యార్థుల భోజనశాల పక్కన కాలువకు మళ్లించడంతో అక్కడ దుర్వాసన ఎక్కువగా వస్తుంది. అదేవిధంగా భోజనశాల లో వేస్ట్ వాటర్ వెళ్లేందుకు భోజనశాల చుట్టూ కాలువ తీసి నీరు బయటకు వెళ్లేచోట చిన్న పైపు పెట్టడంతో మురికి నీరు చేరి భయంకరంగా దుర్వాసన వస్తూ విద్యార్థులను రోగాలకు గురిచేస్తుందని వసతి గృహానికి పాఠశాలకు మధ్యలో చెక్ డాం కాలువ తీశారని ఆ కాలువపై బండలు వేసి మూసివేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన విద్యార్థులు కాలువలో పడే ప్రమాదం ఉందని అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయడంలో కరెంటు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అదేవిధంగా విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ వరకు వేసిన రోడ్డుకు ఇరువైపులా మట్టి తోలడంలో కూడా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. వర్షం వస్తె విద్యార్థుల వసతిగృహ మెట్లపైన నీరు ప్రవహిస్తుండటంతో విద్యార్థులు జారిపడే ప్రమాదముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హాస్టల్కు మరియు భోజనశాలకు సరఫర అయ్యే నీటి పైపులైను ఇప్పటికే పలుసార్లు పగిలిందని అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. దాదాపు 700 మంది కి పైగా విద్యార్థులు ఉన్న గురుకుల పాఠశాలకు కేవలం నలుగురు మాత్రమే వర్కర్స్ ఉన్నారని, విద్యార్థుల తరగతి గదులు కూడా 14 మాత్రమే ఉన్నాయని అవి కేవలం 560 మందికి మాత్రమే సరిపడతాయని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలకు హాస్టల్కు నాసిరకమైన నాణ్యతలేని పైపులు వాడడంతో వాల్స్ అన్ని ఒకేసారి తిప్పితే ఎక్కడికక్కడ పైపులు పగులుతున్నాయని నాసిరకమైన పనులు చేసిన కాంట్రాక్టర్ పై వారికి సహకరించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులకు తక్షణ పరిష్కారం చూపాలని, అదేవిధంగా వర్కర్స్ ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, హాస్టల్ వరకు వేసిన రోడ్డు పునర్నిర్మించాలని, రోడ్డుకి ఇరువైపులా మట్టి తోలి విద్యార్థులకు దెబ్బలు తగలకుండా చూడాలని, భోజనశాల చుట్టూ ఉన్న కాలువను ప్రహరీ గోడ అవతలి వైపుకు మళ్ళించి విద్యార్థులు రోగాల బారిన పడకుండా మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆయన కోరారు. కేవలం కాంట్రాక్టర్లు బిల్లుల కోసమే త్వరితగతిన పనులు పూర్తి చేశారని ఏ ఒక్క పని లో కూడా నాణ్యత లేదని స్కూల్ బిల్డింగు వసతిగృహము భోజనశాల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లపై వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు సోమిరెడ్డి పల్లె నారాయణ చేజర్ల రవి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు... సీఐ పులి శేఖర్ గౌడ్

## ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి.

తుగ్గలి:ఉదయం న్యూస్:



రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకై వాహనదారుల కొరకు పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.డిజిపి హరీష్ కుమార్ గుప్తా,కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున తో కలసి మంగళవారం రోజున జొన్నగిరి గ్రామం నందు వాహనదారులకు,గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ పులి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాన్ని అతివేగంగా నడపరాదని, అతివేగం వలన ప్రమాదాలు జరగవచ్చని ఆయన అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ను ధరించాలని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు నెలలో 4-10 వ తేది వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని,ఆగస్టు 11-17 వ తేదీ వరకు వాహనాలపై హై స్పీడ్ డ్రైవింగ్ నిర్వహించామని,ఆగస్టు 18-24 వరకు హెల్మెట్ పై ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. అదేవిధంగా ఆగస్టు 25-31 వరకు ఎక్కువగా ప్రమాదాలు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించేందుకు ప్రత్యేక ట్రైన్ నిర్వహిస్తున్నట్లు సీఐ పులి శేఖర్ గౌడ్ తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సీఐ,ఎస్.ఐ ల ఆధ్వర్యంలో పోలీసులు రహదారులపై స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారని, చట్టాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తానని ఆయన ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై ఎన్.సీ మల్లికార్జున, జొన్నగిరి విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి, మిద్దె వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు బాలన్న,వాహనదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు రీసర్వే మ్యుటేషన్లు జాప్యం చేస్తే చర్యలు



ఆలస్యం చేస్తే తహసీల్దార్ లపై చర్యలు తప్పదు.
తహసీల్దార్ మాట వినని వి ఆర్ ఎ, విలేజ్ సర్వేయర్లను వెంటనే సస్పెండ్ చేస్తా.
జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ హెచ్చరిక.

ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు ఆగస్టు 19 :

భూములు రీ సర్వే, ముటేష్ల ప్రక్రియలో జాప్యం చేస్తేరెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండలాల తాహశీల్దారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మ్యుటేషన్లు, ఆధార్ సంబంధిత సమస్యలు, అన్నదాత సుఖీభవ డేటా సమస్యలు, రీసర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలను వారం రోజుల్లో పూర్తి చేయమని గత వారం చెప్పిన నేటికి పూర్తి చేయలేదని పనితీరు ఇలాగే ఉంటే తాహశీల్దారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వి ఆర్ ఓ, విలేజ్ సర్వేయర్లు తాహశీల్దారుల మాట వినక పోతే మెసేజ్ చేయండి వెంటనే సస్పెండ్ చేస్తామని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బందితో రెగ్యులర్గా సమీక్షలు నిర్వహించాలని తాహశీల్దారుకు సూచించారు. రీ సర్వే డేటా ఈనెలాఖరు నాటికి తాహశీల్దారు లాగిన్ నుండి సబ్ కలెక్టర్ లాగిన్ కి పంపించాలని చెప్పారు. ఈనెల 31వ తేదీలోగా 108 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. హౌస్ సైట్ పట్టాలు రీ వెరిఫికేషన్ చేయాలన్నారు. ఎటపాక, కూనవరం, చింతూరు వి ఆర్ పురం మండలాల్లో హౌస్ సైట్ పట్టాలు వెరిఫికేషన్ సక్రమంగా చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. అన్నదాత సుఖీ భవ సమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధన్యత ఇవ్వాలన్నారు. జలపాతాలకు పర్యాటకులను అనుమతించ వద్దన్నారు. కంట్రోల్ రూంలు సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చింతూరు డివిజన్ లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారని అన్నారు. అవరమైన చోట సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ పై దాడి సబబు కాదు

ఉదయం న్యూస్



ప్రతిపక్ష నేతలు ఎవరైనా అధికార పార్టీ మీద పోరాడుతారు మన దేశ రాజకీయాలలో ప్రతిపక్ష నేత భిన్నం ఆయన ఎన్నికల కమిషన్ను టార్గెట్ చేస్తూ ఉంటారు ఆరోపణలు చేయడం తర్వాత రాజ్యాంగ వ్యవస్థకు క్షమాపణలు చెప్పడం ప్రతిపక్ష నేతకు రాహుల్ గాంధీకి పరిపాటిగా మారింది భారత ప్రజాస్వామ్యానికి విశ్వాసమే పునాది ఆ పునాదిని కాపాడేది ఎన్నికల సంఘం ఆ ఎన్నికల సంఘం విశ్వాసనీయతను దెబ్బతీయడానికి రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలో ఉండే చిన్నచిన్న తప్పిదాలను భూతద్దంలో చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ వారసుడిగా ఇప్పటివరకు పార్టీకి ఒక్క విజయాన్ని అందించలేని తన అసహాయతను వైఫల్యాన్ని ఎన్నికల సంఘంపై రుద్దాలనుకోవడం మంచి పద్ధతి కాదని బ్రాహ్మణ కొట్టుకూరు తెలుగుదేశం నాయకుడు మిలట్రీ సురేష్ అన్నారు నిజమైన భారతీయుడు వైతే ఇలాంటి వ్యాఖ్యలు చేయరు అని మన దేశాన్ని కించపరిచేలా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది ఈ డౌట్ ఇప్పుడు దేశ ప్రజలందరికీ వస్తుంది రాహుల్ నిజమైన భారతీయుడైతే మన దేశ ప్రజాస్వామ్య పునాదులపై ఎందుకు కుట్ర చేస్తారు అర్థంపర్థం లేని ఆరోపణలతో ఎందుకు ఈసీ పై దాడి చేస్తున్నారు దేశమే టార్గెట్ గా రాహుల్ చేస్తున్న కుట్రను భగ్నం చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని టిడిపి నాయకుడు మిల్ట్రీ సురేష్ అన్నారు

# విరామం ఎరుగని మంత్రి సీతక్క

ఎక్కడ ఉన్నా ములుగు ఆలోచనే

ములుగు జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్




ములుగు జిల్లాలో వరద పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సీతక్క.ములుగు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల ప్రభావం నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

చెరువులు, కుంటల నీటి మట్టం, వాగులు, వంకల పరిస్థితులపై అధికారులు మంత్రికి నివేదిక సమర్పించారు. ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరద ప్రాంతాల్లో మానవ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు.

చేవెళ్ల ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, హైదరాబాద్ తిరుగు ప్రయాణం మధ్యలోనే మంత్రివర్యులు ఈ సమీక్ష జరపడం విశేషం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని గుర్తు చేస్తూ, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు అందించడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్ధంగా ఉంచాలని, వరద ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగినంత ఆహారం, తాగునీరు, వైద్య సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.

ప్రతి వాగుపై పట్టు ప్రజా రక్షణలో మంత్రి సీతక్క ముందంజ.

భౌగోళిక పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగిన నాయకులే ప్రజాసేవలో గొప్పగా రాణిస్తారని ఎన్నోసార్లు రుజువైంది. ఇప్పుడు ఆ జాబితాలో మంత్రి సీతక్క కూడా నిలిచారు. తన నియోజకవర్గంలోని ప్రతి చెరువు, వాగు, తోగు, కుంటపై సంపూర్ణ అవగాహనతో, వాటి పేర్లను వేళ్లమీద లెక్కపెట్టినట్టుగా పలుకుతూ, వరద పరిస్థితులపై అధికారులు ఇచ్చిన నివేదికలను సమీక్షించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

కొండాయి, భూటారం, జంపన్న వాగు, ప్రాజెక్ట్ నగర్ వాగు, గుండ్ల వాగు, కాల్వపల్లి%ో% ఇలా ప్రతి వాగుపై ప్రత్యేక పట్టు ఉన్న సీతక్క, అక్కడి పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. జంపన్న వాగు సహా ములుగు జిల్లాలోని అన్ని వాగుల పరిస్థితిపై నిశితంగా దృష్టి పెట్టి, ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వరద ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను తక్షణం సురక్షిత ప్రదేశాలకు తరలించాల్సిందిగా కలెక్టర్‌తోపాటు సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. వచ్చే రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

రాత్రివేళల్లో సైతం అధికారులు విధుల్లో ఉండేలా పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలు వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వాగు నీటి స్థితిని గంట గంటకూ అంచనా వేసి, అవసరమైతే వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క హితవు పలికారు.

ప్రజల ప్రాణాలకు మించినది ఏదీ లేదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చు, అని మంత్రి సీతక్క స్పష్టం చేయడం ద్వారా ప్రజా రక్షణపై తన అపారమైన కట్టుబాటును మరోసారి చాటిచెప్పారు.

## బీఆర్ఎస్ మద్దతు బీజేపీ అడగలేదా?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని జగన్ కు రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేశారని వైసీపీ వర్గాలు ప్రకటించుకున్నాయి. బీజేపీ వైపు నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన లేదు. లోక్ సభలో నలుగురు, రాజ్యసభలో ఐదుగురు సభ్యులు వైసీపీకి ఉన్నారు. మరి బీజేపీ ఇప్పుడు.. భారత రాష్ట్ర సమితిని సంప్రదించలేదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇండియా కూటమితో సంబంధం లేని పార్టీలు, బీజేపీకి పరోక్షంగా అయినా మద్దతు పలుకుతున్న పార్టీలకు మరో దారి లేదు. అడిగినా అడగకపోయినా బీజేపీకి మద్దతివ్వాల్సిందే.అయితే కనీసం అడిగారు కాబట్టి మద్దతిస్తున్నాం అని చెప్పుకోవడానికైనా ఇలా కాల్ వచ్చింది అని చెప్పుకోవచ్చని అనుకుంటున్నారు. కానీ బీఆర్ఎస్ వైపు నుంచి అలా ఫోన్ చేశారన్న లీక్ కూడా రాలేదు. నిజానికి భారత రాష్ట్ర సమితికి లోక్ సభలో ఎంపీలు లేరు. కానీ రాజ్యసభలో నలుగురు ఉన్నారు. నాలుగు ఓట్లు కీలకం కాకపోవచ్చు కానీ, ఓ పార్టీ ఇతర కూటమి వైపు పోకుండా ఉండాలని బీజేపీ చూసుకుంటుంది. ఇప్పటి వరకూ భారత రాష్ట్ర సమితి ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎలాంటి ప్రకటన చేయలేదు.ప్రస్తుతం బీఆర్ఎస్ కు జాతీయ స్థాయిలో ఓ స్ట్రాటజీ తీసుకునే పరిస్థితి లేదు. పూర్తిగా తెలంగాణకే పరిమితవ్వాలని నిర్ణయించుకుంది. ఇప్పుడు బీజేపీని వ్యతిరేకించి, కాంగ్రెస్ ను సపోర్టు చేయలేరు. కాంగ్రెస్ ను వ్యతిరేకించి బీజేపీని సపోర్టు చేయలేరు. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటారు. ఒక వేళ ఎన్నిక జరిగితే రెండు పార్టీలకు దూరం అని ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండే అవకాశం ఉంది.

## నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు

మెదక్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ వాహనాన్ని జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.

ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనాని మెదక్ జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో పాటు మరో 14 రకాల ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబ్కెల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని తెలియజేసారు.

ఈ కార్యాక్రమం లో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మరియు ఏఆర్ డియస్పి రంగా నాథ్, మరియు ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు ఆర్ఐ లు శ్రీరామ కృష్ణ మరియు శ్రీ. శైలందర్ మరియు ఫింగర్ ప్రింట్ ఏఎస్ఐ సీఎచ్. మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ ఇచ్చిన జీవోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డంకి, సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేకపోతున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు. కేసీఆర్ చేసిన పంచాయితీ రాజ్ చట్టంలో రిజర్వేషన్లు అన్నీ 50శాతం లోపే ఉండాలని ఉందన్నారు. ఆ చట్టమే ఇప్పుడు బీసీలకు 42% రిజర్వేషన్లు అందకుండా అడ్డంకిగా మారిందని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ శంకుస్థాపన సభలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల అంశంలో కేసీఆర్ చేసిన తప్పిదం వల్లే సమస్యలు వచ్చాయని తేల్చారు.రేవంత్ రెడ్డి ఈ మాట చెప్పడం ఇదే మొదటి సారి కాదు. అసెంబ్లీలోనూ చెప్పారు. ఢిల్లీ ధర్నాలోనూ చెప్పారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినప్పుడు కోర్టు ఆదేశాల ప్రకారం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతానికి పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. అంతకు ముందే ఉమ్మడి రాష్ట్రంలో సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతితో బీసీలకు ఎక్కువ రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు.. యాభై శాతం లోపే రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశించింది. దాంతో కేసీఆర్‌కూ తప్పలేదు.అయినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీ తరపున కామారెడ్డి డిక్లరేషన్ రిలీజ్ చేశారు. ఇప్పుడు కేంద్రం అంగీకరించకపోవడంతో .. అమలు చేయలేకపోతున్నారు. సెప్టెంబర్ నెలాఖరుకు.. స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకూ రిజర్వేషన్ల అంశంపై ఏం చేద్దామన్నదానిపై రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకోలేకపోయింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరము




బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరము పట్టణ ఆరోగ్యం కేంద్రం గాంధీనగర్ వైద్యాధికారి డాక్టర్ పి.శరత్ చంద్ర ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. స్కూల్ విద్యార్థినులకు వైరల్ ఫీవర్ ఉన్న వారందరికీ రక్త పరీక్షలు చేసి మందులు, ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో

మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ టీ.నరసింహ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ వి.శివరామి రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, హెల్త్ అసిస్టెంట్ కె.వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్త వై. సరస్వతి,ఆశ వర్కర్లు ఎస్ రామకుమారి, ఎస్ నారాయణమ్మ, పి. సుజాత ప్రిన్సిపాల్ టీచర్స్, స్టాఫ్ నర్స్ కళావతి పాల్గొనడం జరిగినది

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



కూటమి ప్రభుత్వం మరో సూపర్ సిక్స్ ఎన్నికల హామీని నెరవేర్చి ముందుకు సాగిందని అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి పేర్కొన్నారు.మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి ప్రయాణం చేయాలన్నా టికెట్ లేని ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఏదో ఒకటి చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు అని అన్నారు. 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించబడుతుంది అని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.

## అచ్యుతాపురంలో రూ.23.88 కోట్ల ఆల్ప్రాజోలం పట్టివేత 8 మంది అరెస్ట్.?



అనకాపల్లి జిల్లా, ఉదయం న్యూస్

అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురంలో భారీగా ఆల్ఫాజోలం పట్టుబడింది. అలానే దీనిని తరలిస్తున్న 8 మందిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. రూ.23.88 కోట్ల విలువ చేసే 119.4 కిలోల ఆల్ఫాజోలంను స్వాధీనం చేసుకున్నారు. ఓ గిడ్డంగిలో తయారు చేసి డెలివరీకి సిద్ధంగా ఉన్న ఆల్ఫాజోలంను నిందితుల నుంచి కస్టమర్లు కొనుగోలు చేస్తున్నారు.హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడకు చెందిన డీఆర్ఐ అధికారులు కలిసికట్టుగా నిర్వహించిన ఆపరేషన్‌లో వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆల్ఫాజోలంతోపాటు 87.8 కిలోల ముడి సరకును కూడా డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## వినాయక మండలి కమిటీ సభ్యులతో సర్వ సమావేశం

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు సమావేశం నిర్వహంచారు. వినాయక చవితి ఉత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎమ్మిగనూరులో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ఘాట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు సందర్శించారు. ఘాట్ వద్ద లైటింగ్స్, క్రేన్లు తదితర ఏర్పాట్లను పరిశీలించారు.వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. వేడుకల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతులపై చర్చించారు. ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

శాంతియూతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని గణశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. గణేశ్ చతుర్థి వేడుకల్లో జిల్లాలోనే ఎమ్మిగనూరు మొదటిస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.

## డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు బిల్లు మంజూరు. 'ఆడియో' కాల్ లీక్?

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్




సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని పైలెట్ గ్రామం అయిన జాన్‌పహాడ్‌లో పంచాయతీ కార్యదర్శి వసూళు ..ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఒక లబ్ధిదారుడిని 2% కమిషన్ ఇవ్వాలని, లేకపోతే బిల్లు మంజూరు అవ్వదని పంచాయతీ కార్యదర్శి బెదిరింపులు.ఈ కమిషన్లో ఏఈ, డీఈలకు కూడా వాటా ఉంటుందని పేర్కొన్న కాల్ రికార్డింగ్‌ను బయట పెట్టిన లబ్ధిదారుడు. మండలంలో అనేక మంది వద్ద డబ్బులు వసూలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న లబ్ధిదారులు.

## మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన 21 నుంచి..

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

మెగా డీఎస్సీలో ప్రతిభచూపిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను ఈ నెల 21 లేదా 22 నుంచి ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది.డీఎస్సీ ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) మార్కుల సవరణకు ఆదివారం వరకు అవకాశం కల్పిం చింది. అభ్యర్థులు ఆన్లైన్లో నమోదు చేసిన టెట్ మార్కులను పరిశీలించి, అనంతరం స్కోర్ కార్డులనువిడుదల చేసింది.గతంలో ఇచ్చినట్లు డీఎస్సీలో టాపర్లు కటాఫ్ మార్కులు, మెరిట్ లిస్టులు ఇవ్వకుండా నేరుగా సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.జిల్లాల వారీగా జాబితాలు ప్రకటించి, సర్టిఫికెట్ల పరిశీలనకు అభ్యర్థులను ఆహ్వానిస్తారు. పరిశీలన అనంతరం తుది జాబితాను రూపొందిస్తారు.సెప్టెంబరు నెల మొదటి వారంలోపు జాబితాలను సిద్ధం చేయనున్నారు. రెండో వారంలో పోస్టింగ్లు ఇవ్వాలని భావిస్తున్నారు.

## అదరహెూ ......అంజలి ముద్రలో గరుత్మంతుడు.....!

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



కడప జిల్లావల్లూరు మండలం అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ, పంచ నదీ క్షేత్రం పుష్పగిరి లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై అంజలి ముద్ర(చేతులు జోడించి నమస్కరిస్తున్న భంగిమ)లో అధరహో అనిపించే గరుత్మంతుని శిల్పం ఉందని రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం తెలిపారు. గరుత్మంతుడు హిందూ పురాణాలలో ఒక గరుడ పక్షి (గ్రద్ద). విష్ణుమూర్తికి వాహనమన్నారు. గరుడుడు మహా బలశాలి,బంగారు కాంతి కలవాడని, నాగాభరణం భూషితుడని, మోకాళ్ళ నుంచి బంగారు రంగు కలవాడని చెప్పారు. స్వతహాగా పొడవైన బాహువులు,పెద్దమూపు, మొలపైన తెలుపు వర్ణం, కంఠం వరకు ఎరుపు కలిగిన వినయశీలని తెలిపారు.ఈ శిల్పం లో గరుడ మోకాళ్లపై వంగి కూర్చున్న నట్లుగా కుడికాలు కొద్దిగా వంచి, ఎడమ కాలు మరింత వంచినట్లుగా శిల్పులు చెక్కారన్నారు.ఉదరం కింది నుంచి పిక్కల వరకు వస్త్రాదరణ ఆనాటి సంస్కృతి, సాంప్రదాయం,చరిత్రను తెలుపుతోందనిచెప్పారు.. స్వామి వెనకాల పెద్ద రెక్కలను ప్రస్ఫుటంగాచిత్రీకరించారని తెలిపారు. చేతులకు కడియాలు ఉన్నాయన్నారు. చెవులు చాలా పెద్దవిగా, తల పైన కిరీటాన్ని ధరించినట్లు గాఆశిల్పులు అద్భుతంగామలిచారని వివరించారు. గరుత్మంతుని పేరు తలచినంతనే సర్వ విషములు హరించి పోతాయని తెలిపారు. రామాయణంలో రామ లక్ష్మణాలపై ఇంద్రజిత్తు సంధించిన బాణాలకు ప్రమాదపబారిన పడిన వారికి మెరుపు వేగంతో గరుత్మంతుడు వచ్చి వారికి సహాయపడినట్లు రచయిత చెప్పారు . మహాభారతంలో కూడా గరుత్మంతుని పై మరొక కథనం ప్రచారంలో ఉన్నట్టు రమేష్ వెల్లడించారు..

## అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

అమెరికాలో నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొంటున్నారు. తాజాగా 6,000 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు అమెరికాలో నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొంటున్నారు. తాజాగా 6,000 మంది అంతర్జాతీయ విద్యార్థుల (యూఎస్ఏ వీసా రద్దు) చేసినట్లు బీబీసీ రిపోర్టులో పేర్కొంది. అమెరికా విదేశాంగశాఖ ఈవిషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. 4,000 మంది దేశ చట్టాలు ఉల్లంఘించడం, దాడులు, మత్తులో డ్రైవింగ్, దోపిడీలకు పాల్పడటం వంటివి చేసినట్లు తెలుస్తోంది. అమెరికా చట్టాల్లోని ఐఎన్ఏ 3బీ కింద ఉగ్రవాదానికి పాల్పడిన దాదాపు 300 మంది కూడా ఈ జాబితాలో ఉన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో ఈ వీసాల రద్దు వ్యవహారం వెలుగులోకి రావడం గమనార్హం. ట్రంప్ రెండోసారి అమెరికా (యూఎస్ఏ) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక దేశంలో ఉన్నత విద్యావ్యవస్థను పునర్ వ్యవస్థీకరించే పనిలో పడ్డారు. ప్రధాన విశ్వవిద్యాలయాలను లక్ష్యంగా చేసుకొని తీవ్రస్థాయిలో పాలసీల మార్పులు చేపట్టారు. ఇవి అంతర్జాతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తొలుత జనవరిలో యాంటీసెమిటిజమ్‌ను(యూదులపై వ్యతిరేకత) అరికట్టేలా బిల్లును పాస్ చేశారు. అంతర్జాతీయ విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు చేపడితే ఈ ఆదేశాల ప్రకారం వారిని దేశ బహిష్కరణ చేయవచ్చు. విదేశీ విద్యార్థులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ జూన్‌లో ట్రంప్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. అనంతరం సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినతరం చేశారు. ఫారెన్ స్టూడెంట్స్ కచ్చితంగా వారి సామాజిక మాధ్యమ ఖాతాలు బహిర్గతం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పోస్టులు, కామెంట్లు, లైక్‌లను అమెరికా అధికారులు పరిశీలించి.. వారు జాతీయ భద్రతకు ముప్పు కాదు అని భావిస్తే మాత్రమే వీసా ప్రక్రియలో ముందుకువెళతారు. ఇక కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో కోత విధించారు.

# డేటా సిటీ దిశగా అడుగులు..

## ఢిల్లీ పర్యటనలో లోకేష్ కీలక ప్రతిపాదన!



**ఏపీ:** పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్న ప్రభుత్వం ఆ దిశగా అనేక ప్రణాళి కలు రచిస్తోంది. ఓ వైపు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతూనే.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర సంస్థలను కూడా ఏపీకి రప్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమం లోనే నారా లోకేష్ ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ అయిన నారా లోకేష్.. విశాఖలో డేటా సిటీ ఏర్పాటు, ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కేంద్రం సహకరించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో నారా లోకేష్ సోమవారం భేటీ అయ్యారు. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, జైశంకర్, హర్దీప్ సింగ్ పూరీలతో నారా లోకేష్ భేటీ అయ్యారు. విదేశాంగ మంత్రి జైశంకర్?తో భేటీ సందర్భంగా నారా లోకేష్ డేటా సిటీ ప్రస్తావన తీసుకువచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు, వివిధ అంతర్జాతీయ కంపెనీలను ఏపీకి ఆహ్వానించేందుకు ఏపీ ప్రభుత్వం నుంచి ఓ బృందం ఇటీవల సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా పలువురు ఉన్నతాధికారులతో కూడిన బృందం ఇటీవల సింగపూర్‌లో పర్యటించింది. ఈ పర్యటన తాలూకు వివరాలను నారా లోకేష్.. విదేశాంగ మంత్రి జైశంకర్‌కు వివరించారు. సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు. ఈ క్రమంలోనే సాగర తీరం విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని నారా లోకేష్ కోరారు. రాష్ట్రం నుంచి ఎంతో మంది యువత విదేశాల్లో కొలువుల కోసం వెళ్తుంటారని.. అలాంటి వారికి సాఫ్ట్ స్కిల్స్‌లో ట్రైనింగ్ ఇచ్చేందుకు గానూ విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. విశాఖలో డేటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి , ప్రగతికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని జైశంకర్ హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలిసిన నారా లోకేష్.. ఏపీలో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ నెలకొల్పుతామని ప్రకటించింది.

ఈ నేపథ్యంలో ఈ సెంటర్‌ను ఏపీలో ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరుతున్నారు నారా లోకేష్. ఫిబ్రవరిలో ఢిల్లీలో పర్యటించిన సందర్భంగానూ నారా లోకేష్ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ సందర్భంగా విశాఖలో ఏర్పాటు చేసే డేటా సిటీకి సహకారంతో పాటుగా ఏపీలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లల్లో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్.. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తులో ఏఐకు ప్రాధాన్యం పెరుగుతుందని, ఆ రంగంలో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయనే నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం ఏఐ రంగం మీద ప్రత్యేక దృష్టి సారించింది.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్..



**ఏపీ:** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్ లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. రుస్తుం మైనింగ్ కేసులో కాకాణికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ 8 కేసులలో ఆయనకు బెయిల్ వచ్చింది. దీంతో ఆగస్ట్ 18న జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి భారీ ఊరట లభించింది. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మైకా మైనింగ్ కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం ఎనిమిది కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరైనట్లు అయ్యింది. ఈ నేపథ్యంలో గత 85రోజులుగా జైల్లో ఉన్న ఆయన.. మంగళవారం జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, రూల్స్‌కు వ్యతిరేకంగా పేలుడు పదార్థాల వాడకం, గిరిజనులను బెదిరించారనే ఆరోపణలపై మే నెలలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.అప్పటి నుంచి ఆయన రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్నారు.

కాకాణిపై నమోదైన పలు కేసులలో ఇప్పటికే బెయిల్ మంజూరు కాగా.. తాజాగా రుస్తుం మైనింగ్ కేసులోనూ ఊరట లభించింది. పొదలకూరు మండలం తాటిపర్తిలోని రుస్తుం మైన్స్‌లో అక్రమ మైనింగ్ జరిగిందనే ఆరోపణలపై 2025 ఫిబ్రవరిలో మైనింగ్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పొదలకూరు పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మీద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఏ4గా చేర్చారు. తాజాగా ఈ కేసులో ఆయనకు బెయిల్ రావటంతో జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అక్రమమని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతున్నారనే కారణంతోనే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని వైసీపీ నేతలు మండిపడుతు న్నారు. కాకాణిపై తప్పుడు కేసులు పెట్టి వేధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. తాజాగా హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో వైసీపీ కార్యకర్త లు, కాకాణి మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 85 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వస్తారంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నాయి నెల్లూరు వైసీపీ శ్రేణులు.

## వైఎస్సార్‌సీపీ మద్దతు కోరుతూ

# జగన్‌కు కేంద్రమంత్రి ఫోన్

**ఏపీ:** ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికపై జగన్‌తో మాట్లాడారు.. రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని కోరారు. బీజేపీ నుంచి వచ్చిన ఈ ప్రతిపాదనపై పార్టీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని జగన్ రాజ్‌నాథ్ సింగ్‌కు తెలిపారు. జగన్ ఇటీవల ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ టార్గెట్‌గా విమర్శలు చేశారు.. దీంతో బీజేపీ చేసిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. త్వరలోనే దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ లోక్‌సభలో నలుగురు.. రాజ్యసభలో ఏడుగురు ఎంపీలు ఉన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఖరారయ్యారు. ఆదివారం సాయంత్రం బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ, అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఆయన తమిళనాడుకు చెందినవారు. సీపీ రాధాకృష్ణన్ గతంలో జారండ్ గవర్నర్‌గా పనిచేశారు. ఆ సమయంలో తెలంగాణ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న ఓబీసీ నేత. తమిళ నాడులోని గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. రాధాకృష్ణన్ రెండుసార్లు కోయంబత్తూరు నుంచి లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నడ్డా విపక్షాలకు పిలుపునిచ్చారు. ఎన్డీయేకు లోక్‌సభ, రాజ్యసభలో బలం ఉండటంతో రాధాకృష్ణన్ ఎన్నిక లాంఛనమే అని టాక్ వినిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల నాయకులకు తగిన ప్రాధాన్యం ఇచ్చేలా బీజేపీ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసింది. రాధాకృష్ణన్ దక్షిణాది బీజేపీలో సీనియర్ నాయకుడు. ఆరెస్సెస్ మద్దతు కూడా ఉంది. 2026లో తమిళనాడు ఎన్నికలు జరగనున్నాయి. ఈ కారణాల వల్ల బీజేపీ రాధాకృష్ణన్‌ను వైపు మొగ్గుచూపిందా అనే చర్చ జరుగుతోంది. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్ర పతి పదవి నుంచి దిగిపోయాక దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారా అంటున్నారు. తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రధాని మోదీ, బీజేపీ, ఎన్డీయే పక్షాలకు రాధాకృష్ణన్ ధన్యవాదాలు తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించారని.. తనపై ఉంచిన నమ్మకానికి భావోద్వేగానికి గురయ్యానన్నారు. దేశం కోసం తన తుదిశ్వాస వరకూ పనిచేస్తానన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సంచలన నిర్ణయం..

**విశాఖ:** స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేయగా, తాజాగా 44 విభాగాల ప్రైవేటీకరణకు యాజమాన్యం టెండర్లు పిలిచింది. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, కోకోవెన్, సింటర్ ప్లాంట్‌తో పాటు బ్లాస్ట్ ఫర్నేస్, వైర్ రాడ్ మిల్లు వంటి కీలక విభాగాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీనిపై ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 9 వరకు టెండర్ దాఖలుకు గడువు ఉంది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. విశాఖసట కపం ఉక్కు కర్మాగారంలోని కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది. దీంతో ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటికే రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ఎంహెచ్‌పీ), కోకోవెన్, సింటర్ ప్లాంట్ వంటి విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. థర్మల్ పవర్ ప్లాంటును కూడా ప్రైవేటుపరం చేయడానికి టెండర్ పిలిచారు. దీనికి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) కోరుతూ ప్రకటన విడుదల చేశారు. తాజాగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఏకంగా 44 విభాగాల ప్రైవేటీకరణకు టెండర్లు పిలిచింది. దీనికోసం ఈవోఐ జారీ చేసింది. టెండర్ దాఖలు చేయడానికి సెప్టెంబరు 9 వరకు గడువు ఉంది.



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఈవోఐలు జారీ చేయడం ఒక మార్గం అని అంటున్నారు కార్మిక సంఘాల నేతలు. ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ ప్రైవేటీకరణ కోసమే అన్నట్లుగా ఉందని.. పర్మినెంట్ సిబ్బందిని నియమించి, వారితో ప్లాంట్‌ను నడిపించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈవోఐలను యాజమాన్యం ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మెయింటెనెన్స్ పనుల కోసం ప్రైవేట్ టెండర్లు పిలిచేవారని.. ఇప్పుడు ముఖ్యమైన పనులను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు విడుదల చేశారన్నారు. ప్రభుత్వం ప్యాకేజీ ఇచ్చామని చెబుతోందని.. కానీ ప్రభుత్వ రంగ సంస్థను బలోపేతం చేయకుండా ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదంటున్నారు.

తెలంగాణలోని మాధారం గనులతో పాటు ఉక్కు కర్మాగారంలోని కొన్ని విభాగాలు జాబితాలో చేరాయి. బ్లాస్ట్ ఫర్నేస్ 1, 2, 3లోని కొన్ని సెక్షన్లు, సీపీపీ, వైర్ రాడ్ మిల్ (డబ్ల్యూఆర్ఎం) వంటి విభాగాలు ఇందులో ఉన్నాయి. అలాగే ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఈఎండీ), రోలింగ్ మిల్, మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. సెంట్రల్ మిషన్ షాప్ (సీఎంఎస్), ఇంజినీరింగ్ షాప్స్ అండ్ ఫౌండ్రీ (ఈఎస్ అండ్ ఎఫ్) విభాగం కూడా ఉన్నాయి. స్టీల్‌మెన్ షాప్ (ఎస్ఎంఎస్), రిఫ్యాక్టరీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ (ఆర్ఈడీ), క్రేన్స్ వంటి విభాగాలు కూడా ఈ లిస్టులో ఉన్నాయి.

# కేజీబీవీ ప్రిన్సిపల్ వ్యవహారంలో మరో ట్విస్ట్..

**కేజీబీవీ ప్రిన్సిపల్‌ను ఉద్దేశించి టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో నెగిటివ్ పోస్టులు పెట్టడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నం**



**ఆమదాలవలస:** టీడీపీ ఎమ్మెల్యే, ఆమదాలవలస శాసనసభ్యుడు కూన రవికుమార్ మీద ఆరోపణలు చేసిన కేజీబీవీ ప్రిన్సిపల్ వ్యవహారం మరో మలుపు తీసుకుంది. కేజీబీవీ ప్రిన్సిపల్ ఆత్మహత్యకు యత్నించారనే ప్రచారం జరుగుతోంది. ఆస్పత్రిలో బెడ్ మీద చికిత్స పొందుతున్న ఫోటోను వైసీపీ షేర్ చేసింది. టీడీపీ తనపై చేస్తున్న నెగటివ్ ట్రోలింగ్ తట్టుకోలేక ఆమె ఆత్మహత్యకు యత్నించారంటూ వైసీపీ ఆరోపిస్తోంది. అయితే టీడీపీ శ్రేణులు దీనికి కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు అమెరికా పర్యటన లో ఉన్న కూన రవికుమార్.. అమెరికా నుంచి రాగానే ఈ ఘటనపై అన్ని వివరాలు వెల్లడిస్తానని చెప్పారు.

ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కూన రవికుమార్ మీద కేజీబీవీ ప్రిన్సిపల్ చేసిన ఆరోపణలు సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం మరో మలుపు తీసుకుంది. ఎమ్మెల్యే కూన రవికుమార్ తనను వేధిస్తున్నారంటూ గత మూడు నాలుగు రోజులుగా ఆరోపణలు చేస్తున్న కేజీబీవీ ప్రిన్సిపల్ ఆత్మహత్యకు యత్నించినట్లు వార్తలు వస్తున్నాయి. కేజీబీవీ ప్రిన్సిపల్‌ను ఉద్దేశించి టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో నెగిటివ్ పోస్టులు పెట్టడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. మరోవైపు ఎమ్మెల్యే కూన రవికుమార్ మీటింగ్‌లంటూ రాత్రి 11 వరకూ ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆరోపించిన సంగతి తెలిసిందే. ప్రశ్నించినందుకు అవినీతి ఆరోపణలు చేసి బదిలీ చేశారని కేజీబీవీ ప్రిన్సిపల్ ఆరోపిస్తున్నారు.

మరోవైపు సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు చేస్తున్న ఆరోపణలకు, టీడీపీ శ్రేణులు కౌంటరిస్తు న్నాయి. కూన రవికుమార్ తాత స్వాతంత్ర్య సమరయోధులని.. వాళ్ళ కుటుంబం వందేళ్ల నుంచి ప్రజా జీవితంలో ఉందని చెప్తున్నారు. ఎంతో మంది కార్యకర్తలని ఇంటికి పిలిచి వాళ్ళకి ఒక మార్గం చూపే వ్యక్తి కూన రవికుమార్ అని.. అలా లబ్ధి పొందిన వారు ఎంతోమంది ఉన్నారని చెప్తున్నారు. అలాంటి ఎమ్మెల్యే ముగ్గురు ప్రిన్సిపాల్స్‌తో కాన్ఫరెన్స్ కాల్ లో మాట్లాడితే.. దాన్ని ఒక బూతులా చూపించి.. మహిళకు కాల్ చేసి వేధించారంటూ వైసీపీ ప్రచారం చేస్తోందని మండిపడుతున్నారు. రాత్రి 8:28 సమయంలో మాట్లాడితే.. అర్ధరాత్రి తర్వాత కాల్స్‌తో వేధించారు అంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలపై ఆమదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించారు. కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకే ప్రిన్సిపల్ తన మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రిన్సిపల్ ఆరోపణలు అన్నీ అవాస్తవాలని.. తాను అమెరికా పర్యటన నుంచి రాగానే అన్ని వివరాలను వెల్లడిస్తానని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ చెప్తున్నారు. అడ్మిషన్లకు అక్రమంగా నగదు వసూలు, నిత్యావసర వస్తువుల దారి మళ్లింపు వంటి అంశాలపై కేజీబీవీ ప్రిన్సిపల్‌ను ప్రశ్నించానని.. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆమె తనపై తప్పుడు ప్రచారం చేస్తోంద న్నారు. ఏపీ ప్రభుత్వం చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమం గురించి ముగ్గురు ప్రిన్సిపల్స్‌తో ఒకే సారి తాను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించానని.. అయితే ఒక్కరికే చేసి వేధించినట్లు ఆరోపణలు చేస్తున్నారని కూన రవికుమార్ చెప్తున్నారు.

# దర్శనం కోసం భక్తుల పరుగులు..

**తిరుమల:** వరుస సెలవుల కారణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయింది. సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. అయితే, కొందరు ఆగస్టు 16న భక్తులు పరుగులు తీస్తున్నారంటూ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. దీనిపై స్పందించిన ఫ్యాక్ట్ చెక్ టీమ్ అది ఫేక్ వీడియో అని తేల్చింది. భక్తులు క్యూ లైన్లలో సాఫీగా వెళ్తున్నారని, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

తిరుమలలో భక్తుల రద్దీ కనిపిస్తోంది.. వీకెండ్‌తో పాటుగా వరుసగా మూడు రోజుల పాటూ సెలవులు రావడంతో కొండపై రద్దీ పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్టుమెంట్లు నిండి కృష్ణ తేజ గెస్ట్‌హౌస్ వరకు క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. టోకేన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోందని చెబుతున్నారు. రూ.300 దర్శనానికి 3–4 గంటల సమయం.. సర్వ దర్శనం టోకెన్ పొందిన భక్తులకు 4–6 గంటల సమయం పడుతుంది. ఆదివారం శ్రీవారిని 86,364 మంది భక్తులు దర్శించుకున్నారు.. 30,712 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.46 కోట్లు వచ్చిది. తిరుమలలో భక్తుల రద్దీపై ఓ వీడియో వైరల్ అయ్యింది.. ‘ తిరుమలలో భక్తులు పరుగులు .. శనివారం ఉదయం (ఆగస్టు 16న) నుంచి క్యూ లైన్లలో ఉన్న భక్తులు.. టీటీడీ తికమక ప్రకటనతో దర్శనానికి రోడ్డుపై భక్తులు పరుగులు.. తొక్కిసలాట లాంటి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు నారా చంద్రబాబు నాయుడు?’ అంటూ కొందరు ఓ వీడియోను ట్వీట్ చేయడంతో వైరల్ అయ్యింది. తిరుమలలో వీడియో వైరల్ కావంతో ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. ఈ వీడియోకు సంబంధించి ఏం జరిగిందో వివరణ ఇచ్చింది.. తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

‘ఆగస్టు 16వ తేదీ శనివారం ఉదయం తిరుమలలో భక్తులు పరుగులు తీసారని... టీటీడీ చేసిన తికమక ప్రకటనే దానికి కారణమని... తొక్కిసలాట జరిగితే ఎవరు బాద్యులని ప్రశ్నిస్తూ ఒక ఫేక్ వీడియో పెట్టి కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అది కేవలం ఫేక్ వీడియో. వరుస సెలవుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీటీడీ కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఫలితంగా ఎక్కడా భక్తులు గందరగోళానికి గురి కావడం కానీ, పరుగులు పెట్టడం కానీ జరగలేదు. ఆగస్టు 16 వ తేదీ నాటి వాస్తవ వీడియో చూసిన వారెవరికైనా అక్కడ భక్తులెవరూ ప్రమాదకరంగా పరుగులు పెట్టలేదని.. క్యూ లైన్లలో సాఫీగా వెళ్ళి దర్శనం చేసుకున్నారని అర్థం అవుతుంది. తిరుమల విషయంలో కొందరు కావాలనే ఇటువంటి ఫేక్ ప్రచారాలకు దిగుతూ, భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ.. వారి మనోభావాలను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు. స్వామి పై నమ్మకం లేని కొందరు చేస్తున్న కుట్ర ఇది. అటువంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించదు. చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటుంది’ అని ఫ్యాక్ట్ చెక్ టీమ్ హెచ్చరించింది. మొత్తం మీద తిరుమలలో వీడియోపై ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది.



# ఉచిత బస్సు ఆ మహిళలకు వర్తించదు..

**ఏపీ:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం.. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు మండలాల మహిళలకు అందడం లేదు. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల మహిళలకు ఈ పథకం వర్తించకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల నుంచి భద్రాచలం వెళ్లే బస్సులను అంతరాష్ట్ర సర్వీసులుగా పరిగణించడమే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు. తమకు ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలవుతుండగా.. ‘స్త్రీ శక్తి’ పథకం నాలుగు మండలాల్లో మాత్రం అమలు కావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొన్ని మండలాల్లో అమలు కావడం లేదు. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల మహిళలకు ఈ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందుబాటు లో లేదు. ఈ మండలాలు రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటమే దీనికి కారణం. ఈ మండలాలకు ఆర్టీసీ బస్సులు తెలంగాణలోని భద్రాచలం వరకు తిరుగుతున్నాయి. అధికారులు వీటిని అంతరాష్ట్ర సర్వీసులుగా చూపిస్తున్నారు.. దీనివల్ల ఈ నాలుగు మండలాల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలగానే మిగిలిపోయింది.

ఏపీ నుంచి ఆర్టీసీ బస్సులు కొన్ని తెలంగాణలోని భద్రాచలం వరకు వెళతాయి. కొన్ని బస్సులు ప్రయాణించే మార్గాల్లో రెండు కిలోమీటర్లు ప్రయాణిస్తే భద్రాచలం వస్తుంది.. అయితే తమకు ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అని మహిళలు కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి.. తమకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అంటున్నారు. ఈ నాలుగు మండలాల వారికి ఈ ఇబ్బంది ఎదురవుతోందంటున్నారు. భద్రాచలం నుండి విలీన మండలాలకు వెళ్లే బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై స్పష్టత కోరుతున్నారు. నెల్లిపాక వరకు టికెట్ కొని, అక్కడి నుండి ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలని మహిళలు అభ్యర్థిస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం, రాజోలు, గోకవరం డిపోల నుండి భద్రాచలం వెళ్లే బస్సుల్లోనూ నెల్లిపాక వరకు ఉచిత ప్రయాణం కల్పించాలని కోరుతున్నారు. ఏపీ నుంచి తెలంగాణలోని భద్రాచలానికి బస్సులు నడుస్తున్నాయి. విజయవాడ, గన్నవరం, కాకినాడ, గోకవరం, రాజమహేంద్రవరం, రాజోలు డిపోల నుండి బస్సులు ప్రతిరోజు భద్రాచలం వెళ్తాయి. వీఆర్‌పురం నుండి కూనవరం మీదుగా పల్లెవెలుగు బస్సులు షటిల్ సర్వీసులుగా నడుస్తున్నాయి. ఏపీలో మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ అవకాశం ఉంది.. ప్రభుత్వ గుర్తింపు కార్డు (రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు వంటివి) చూపిస్తే చాలు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ “స్త్రీ శక్తి” పథకం ద్వారా దాదాపు 2.62 కోట్ల మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ.1,942 కోట్లు భారం పడుతుంది. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని వర్తిస్తుంది. అయితే అంతరాష్ట్ర బస్సులకు మాత్రం కండిషన్స్ అప్లై అంటున్నారు.

# రోడ్ల పరిస్థితి దారుణం %-% సంవత్సరాలుగా మరమ్మతులకు నోర్చుకోని రోడ్డు..

**పూర్తిగా గుంతలతో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు - ప్రజాప్రతినిధులపై ప్రజలు విమర్శలు.**

**రోడ్ల దుస్థితి పై ప్రతినిధుల నిర్లక్ష్యం - ప్రజలు ఆగ్రహం వ్యక్తం.**

**అభివృద్దే లక్ష్యమన్న కూటమి ప్రభుత్వం - సంక్షేమ పథకాలే అభివృద్ధా ? రోడ్లు బాగు చేయడం అభివృద్ధి కాదా?**

**ఈ ప్రభుత్వంలో R&D అధికారులు ఉన్నారా?**

**ప్రభుత్వాలు మారినా ప్రజల ఇబ్బందులు మారట్లేదు..**




**కడపజిల్లా ఉదయం న్యూస్**

బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని ఓబులాపురం – జ్యోతి క్షేత్రం ప్రధాన రహదారి అయిన మిద్దేల నుండి ఓబులాపురం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా, అద్వానంగా,గుంతల మయంగా మారింది. చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం చెరువులు,కుంటలను తలపించేలా నీటితో నిండాయి. ఈ రహదారిపై వందలాదిమంది ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగులు,రైతులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడమే కష్టతరంగా మారింది. ప్రజలు మోటారు బైకుల్లో,ఆటోలల్లో ఈ రోడ్డుపై ప్రయానించాలంటేనే ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడే పరిస్థితి ఏర్పడింది.ఓబుళాపురం–వరికుంట్ల వరకు ప్రధాన రహదారి లో రోడ్డుకు ఇరుపక్కలా కంప చెట్లతో రోడ్లు మొత్తం విస్తరిస్తూ ఉన్నాయి.మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు అగుపడక ప్రమాదం జరిగే పరిస్థితి మెండుగా ఉంది. ఈ ప్రధాన రహదారి వెంబడి మండల అధికారులు ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు.ఏ ఒక్కరికి కూడా బాధ్యత లేనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు అయినటువంటి కూటమి,వైస్సార్సీపీ కి చెందిన మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఆయా పార్టీల ఇంచార్జ్ లు,మండల నాయకులు ఎంతో మంది ఈ రహదారి వెంబడి జ్యోతి క్షేత్రానికి వెళ్లి వస్తూ ఉంటారు. ఏ ఒక్కరికి కూడా రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న కంపచెట్లను తొలగించాలన్న ఆలోచన కానీ,అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును బాగు చేయాలనే ఉద్దేశం కానీ,ఉన్నట్టు కూడా అనిపించట్లేదు. ప్రతిరోజు ప్రజలు వారి వారి అవసరాల నిమిత్తం పట్టణాలకు వెళ్లి వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లి రావాల్సిన పరిస్థితి. రోడ్డు మొత్తం గుంతలతో వుండి చిన్నపాటి వర్షానికి కూడా రోడ్డు కనపడని పరిస్థితి ఏర్పడింది.ఈ రహదారిలో గుంత ఎటుపక్క ఉందో, రోడ్డు ఎటుపక్క ఉందో తెలియక వాహనదారులు,ప్రజలు ఇబ్బందులు పడుతూనే ప్రయాణిస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఆర్%ఆ%డి అధికారులు విధులలో ఉన్నారా? అనే సందేహం ప్రజలకు ఏర్పడింది.

**నాయకులకు ప్రజల అవస్థలు,ఇబ్బందులు కనపడవా? ప్రజల ఓట్లతోనే పనా?**

ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తాం... అని చెప్పిన నాయకులు ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు ప్రజల సమస్యలు మరిచిపోయారని విమర్శిస్తున్నారు. అనేకసార్లు అనేక పత్రికల్లో ఈ సమస్యపై విలేకరులు రాసినా కూడా ఏ ఒక్క నాయకులు కానీ,ఏ ఒక్క అధికారి కానీ,స్పందించిన దాఖలాలు లేవు. మరి నాయకులు అధికారులు ప్రజల కోసం పనిచేయట్లేదు వారి వారి స్వార్థం కోసం పనిచేసే విధంగా తయారయ్యారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు సరిగా లేవని కూటమి నాయకులు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల ఫోటోలు తీసి పోస్టర్లు చూపిస్తూ హేళన చేసిన వారు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుగనే కూటమి ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. ఏ పార్టీ గెలిచిన...ఏ ప్రభుత్వం ఏర్పడినా ప్రజలను పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు ,ప్రజాపాలకులు స్పందించాలి.. అధ్వానంగా మారిన ఓబులాపురం – మిద్దెల ప్రధాన రహదారిని,రోడ్డు కు ఇరుపక్కలా ఉన్న కంపచెట్లను అధికారులు,ప్రజా పాలకులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేసి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బొందిమడుగుల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలో మంగళవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్ రైతులకు సస్యరక్షణపై పలు సూచనలను తెలియజేశారు. అలాగే మండలంలోని ప్రతి రైతు నానో యూరియా,నానో డిఏపి వాడకాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా కంది పంటలో వర్షం నీరు వెళ్ళిన తర్వాత 319 మరియు పొటాషియం వేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారులు సూచనలను పాటించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్, ఎంపీఈవో లు రంగన్న,నాగరాజ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన యూపీఐ వాడకం.. రోజుకు రూ.90,000 కోట్లకు పైగా లావాదేవీలు!




**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగం శరవేగంగా విస్తరిస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో రోజువారీ లావాదేవీల విలువ ఏకంగా రూ.90,000 కోట్లను దాటింది. ఈ విషయాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ) తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలో యూపీఐ వాడకం ఏ స్థాయిలో పెరిగిందో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.2025లో యూపీఐ లావాదేవీల విలువ, సంఖ్య రెండింటిలోనూ గణనీయమైన వృద్ధి నమోదైనట్లు ఎస్?బీఐ నివేదిక స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరిలో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.75,743 కోట్లుగా ఉండగా, జులై నాటికి అది రూ.80,919 కోట్లకు చేరింది. ఆగస్టులో ఈ జోరు మరింత పెరిగి, రోజువారీ సగటు విలువ రూ.90,446 కోట్లకు చేరుకుందని నివేదిక వివరించింది.లావాదేవీల విలువలోనే కాకుండా, సంఖ్య పరంగా కూడా యూపీఐ వాడకం భారీగా పెరిగింది. జనవరితో పోలిస్తే ఆగస్టు నాటికి రోజువారీ లావాదేవీల సంఖ్య 127 మిలియన్లు పెరిగి, మొత్తం 675 మిలియన్లకు చేరుకుంది. చిన్న మొత్తాల బదిలీల నుంచి పెద్ద మొత్తాల చెల్లింపుల వరకు అన్ని రకాల అవసరాలకు భారతీయులు యూపీఐపై ఎక్కువగా ఆధారపడుతున్నారని ఇది స్పష్టం చేస్తోంది.ఇదే సమయంలో, యూపీఐ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న అగ్రగామి బ్యాంకుల వివరాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు. అత్యధికంగా 5.2 బిలియన్ల లావాదేవీలను నిర్వహించి, టాప్ రెమిటర్‌గా ఎస్?బీఐ నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

# చిన్నారి ప్రాణం కాపాడిన కానిస్టేబుల్ కు పోలీస్ స్టేషన్ సిబ్బంది సబ్ ఇన్స్పెక్టర్ రామ్ మోహన్ రెడ్డి సన్మానం...

**ఉదయం ప్రతినిధి**



ఇటీవల మహానంది దేవస్థానానికి వచ్చిన భక్తులు చిన్నారిని కారులో వదిలి వెళ్లి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న చిన్నారిని కాపాడిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు అభినందనలు తెలుపుతూ శభాష్ అంటూ సన్మానం చేసిన తోటి పోలీసు సిబ్బంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి...

# భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయంలో సంచార, అర్ధ సంచార, విముక్తి జాతుల మహాసభ పత్రిక ఆవిష్కరణ

**నంద్యాల ఉదయం ప్రతినిధి**

సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ "స్ఫూర్తి" కార్యక్రమం ఆగస్ట్ 30 న జరగబోయే సంచార అర్ధ సంచార విముక్త జాతుల మహాసభ కు ముందుగా పత్రిక ఆవిష్కరణ నంద్యాల జిల్లా కార్యాలయం లో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బోయ బాలకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గౌ. శ్రీ. %Dr%. అభిరుచి మధు గారి, పరివేక్షణ లో జిల్లా కార్యాలయంలో పోస్టర్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. ఆగస్ట్ 31 సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార "జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం" అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది బిజెపి రాష్ట్ర అధ్యక్షులు %పీఎచ్% మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో %చీ ఐత్% సంఘాలు కుల సంఘాలు నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా " స్ఫూర్తి " కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజం లో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి " కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచు ఆహ్వాన కరపత్రిక విడుదల చేశారు అలాగే జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ............ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో %చీఐచీ% సెల్ కన్వీనర్. అరబోలు నాగరాజు గారు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు అశ్విన్ కుమార్ గారు, పాలసీ రీసెర్చ్ జిల్లా కన్వీనర్ శ్రీధర్ బాబు గారు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు. %% . బాలవేంకటేశ్వర్లు గారు, బాలముని గారు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవం నిర్వహిస్తామని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు,మంగ్ల వార%శీ%,రథోత్సవంనకు ఉభయ దాతలైన ప్రకాశం జిల్లా వాస్తవ్యుల బ్రహ్మయ్య ధర్మపత్ని సుశీల రథోత్సవాన్ని నిర్వహించారు.శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆదేశాలు మేరకు అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పూజారి,మిథున్ పూజారి,సిబ్బంది చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం : ఎస్ఎఫ్ఐ




**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

కడప నగరం మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కడప నగర ఆధ్వర్యంలో మంగళవారం కడప ఎమ్మార్వో ఎంవిఎస్ నారాయణరెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ కడప నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

కడప నగరంలో చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు లు దోచుకుంటున్నారని అదేవిధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా గల్లీకి ఒకటి విద్యాసంస్థలు ఏర్పరచుకొని విద్యార్థుల తల్లిదండ్రులను రక్తం పీడించేలాగా వేల లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవన్నీ తెలిసి కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది.సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలావరకు అద్దె భవనాల్లో హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ప్రభుత్వం మోసం చేస్తుందని వారన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి వారు అన్నారు. అదే విధంగా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డులు విద్యార్థి సంఘాలను పాఠశాలల ఆవరణంలోనికి రాకూడదు అంటూ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కులకు విరుద్ధమైన ఉత్తర్వులను రద్దు చేయాలని, విద్యార్థుల హక్కులకు నష్టం కలిగే విధంగా ఉన్నాయనీ, కావున ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా పరిష్కరించాలని లేని పక్షంలో విద్యార్థలతో కలిసి ఉద్యమిస్తాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్న, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ నుఆకస్మిక తనిఖీ నిర్వహించిన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్ సలీం భాష.

**.కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



మంగళవారం:–గోనెగండ్ల లోని ఏపీ మోడల్ స్కూల్ ను మంగళవారం నాడు పాఠశాల అసెంబ్లీ జరిగే సమయంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ సలీం భాష గారు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్య, పారిశుద్ధ్య ం, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతులు, ఐఐటీ, నీట్ మరియు విద్యా శక్తి క్లాసుల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశం జరిపి పలు సూచనలు ఇచ్చారు. పది మరియు ఇంటర్మీడియట్లో 100% ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్ష పర్యవేక్షణ, తరగతి గదుల్లో విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాసామర్థ్యాలను పరిశీలించారు.

# నిరాశ్రయులకు అల్పాహారం అందజేత

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు పట్టణంలో మంగళవారం ఉదయం నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో మైదుకూరుచెందిన కీర్తిశేషులు గోవిందు రామ సుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి శ్రీమతి అన్నపూర్ణమ్మ మరియు వారి కుమారులు రామ్మోహన్ రెడ్డి జయ భరత్ రెడ్డి కోడళ్ళు రాధికా రెడ్డి స్రవంతి మనవరాలు రుదిక్ష రెడ్డి సహాయ సహకారాలతో సాయిబాబా గుడి దగ్గర బస్టాండ్ లో,మార్కెట్ కూడలి,వివిధ ప్రాంతాల్లో జీవిస్తున్న సాధువులకు,నిరాశ్రయులకు ,మరియు సుందరయ్య కాలని గుడిసెల్లో ఉండే పెదలకు , అల్పాహారం పూరీలు వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో వన్నెంపల్లె ఉపేంద్ర కుమార్ చెన్నకేశవ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు....

# పిడుగురాళ్లలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం**





**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 19 :**

పిడుగురాళ్ల పట్టణ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు, ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో సమీపంలో గల శ్రీ సాయి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రాఫర్లు తమ జీవితంలో జరిగిన వృత్తి పరమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ మరియు సభ్యులు పాల్గొన్నారు.



# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరణ

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా



వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు– పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు– ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# రామయాణంలో నాది హనుమత్ పాత్ర చిలిపిగా, అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు– ఉత్సాహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# పూజాను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.



# బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల... ఆసక్తితో అభిమానులు



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు– తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు– తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం–టె–స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# త్వరలోనే కొత్త సినిమా

చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్



రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ–వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ– రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతు న్నట్టు–గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబో తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ –టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు– తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు–న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.



# క్షమించండి...

నటి బిపాసా బసుపై మృణాల్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడంతో ఆమె క్షమాపణలు కోరారు. పాత ఇంటర్వ్యూలో బిపాసాను కండలు తిరిగిన మగవాడిలా ఉందంటూ చేసిన కామెంట్స్‌పై మృణాల్ స్పందిస్తూ, తాను టీనేజ్‌లో తెలివితక్కువగా మాట్లాడినందుకు చింతిస్తున్నానని తెలిపారు. బాడీ షేమింగ్ ఉద్దేశం తనకు లేదని, అందం అన్ని రూపాల్లో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. బిపాసా కూడా పరోక్షంగా స్పందిస్తూ మహిళలు దృఢంగా ఉండాలని కౌంటర్ ఇచ్చారు. మృణాల్ ఠాకూర్ పాత వీడియో ఒకటి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అందులో నటి బిపాసా బసును ఉద్దేశించి ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. బిపాసా కండలు తిరిగిన మగవాడిలా ఉంటుందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో, నెట్టింట మృణాల్ ను విపరీతంగా ట్రోల్ చేశారు. దీనిపై ఎట్టకేలకు మృణాల్ స్పందించారు. క్షమాపణలు చెబుతూ ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టారు. "నేను 19 ఏళ్ల టీనేజర్‌గా ఉన్నప్పుడు చాలా తెలివితక్కువ మాటలు మాట్లాడాను. సరదాగా అన్న మాటలు ఇప్పుడు ఇంతమందిని బాధపెడతాయనేది నాకు ఎప్పుడూ అర్థం కాలేదు. జరిగిన దానికి నేను తీవ్రంగా చింతిస్తున్నాను. క్షమించండి. ఎవరినీ బాడీ షేమింగ్ చేయాలనేది నా ఉద్దేశ్యం కాదు. ఇంటర్వ్యూలో సరదాగా మాట్లాడిన మాటలు ఇంత దూరం వెళ్తాయని తెలియదు. నేను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని ఇప్పుడు అనుకుంటున్నాను. కాలక్రమేణా, అందం అన్ని రూపాల్లో వస్తుందని నేను అర్థం చేసుకున్నాను. అది నిజంగా ఎంతో విలువైనది" అని మృణాల్ ఠాకూర్ పేర్కొన్నారు. మృణాల్ ఠాకూర్ కెరీర్ ప్రారంభంలో ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బిపాసా బసు కంటే తాను చాలా అందంగా ఉంటానని పేర్కొన్నారు. బిపాసా కండలు తిరిగిన పురుషుడిలా కనిపిస్తారని, అలాంటి అమ్మాయిలను ఎవరైనా పెళ్లి చేసుకోవాలని అనుకుంటారా అన్నారు. ఆమెతో పోలిస్తే తాను బెటర్ గా ఉన్నానని కామెంట్ చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ కావడంతో పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు, బిపాసా అభిమానులు మృణాల్ మాటలను తప్పుబడుతూ పోస్టులు పెట్టారు.

మృణాల్ వీడియోపై బిపాసా బసు కూడా పరోక్షంగా స్పందించారు. స్త్రీలు బలంగా దృఢంగా ఉండాలని, మహిళలు కండలు పెంచాలని పోస్ట్ పెట్టారు. కండలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచడానికి హెల్ప్ అవుతాయన్నారు. అమ్మాయిలు శారీరకంగా బలంగా కనిపించ కూడదనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రావాలంటూ మృణాల్‌కు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే మృణాల్ ఠాకూర్ క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.

# 'అమ్మ' తొలి మహిళా ప్రెసిడెంట్‌గా

సినీ పరిశ్రమ అంటేనే మగాధిపత్యంగా భావిస్తారు. ఇక్కడ ఎవరు ఎదగాలన్నా.. పాతాళానికి తొక్కేయాలన్నా మగాళ్లదే నిర్ణయమని అంటుంటారు. ఇలాంటి ఇండస్ట్రీలో మహిళల పరిస్థితిపై ఎంతోమంది తమ గళాన్ని విప్పుతూనే ఉంటారు. సినిమాల్లో ఛాన్సులు కావాలంటే కమిట్‌మెంట్లు ఇవ్వాల్సిందేనని, అందుకు ఒప్పుకోకపోతే ఇండస్ట్రీకే దూరం కావాల్సి వస్తుందని గతంలో చాలామంది హీరోయిన్లు సైతం బహిరంగ కామెంట్లు చేసిన ఘటనలు ఉన్నాయి. అలాంటి పరిస్థితులున్న సినీ ఇండస్ట్రీలో ఓ మూవీ అసోసియేషన్‌కి మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైందంటే నమ్మగలమా.. పైగా లైంగిక ఆరోపణలతో పరువు పోగొట్టుకున్న అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా ఓ మహిళ ఎన్నిక అయ్యారంటే నమ్మడం మరీ కష్టం. కానీ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించింది బోల్డ్ బ్యూటీ శ్వేతా మీనన్ మూడు దశ్శాబ్దాల 'అమ్మ' చరిత్రలో ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తొలి నటిగా రికార్డు క్రియేట్ చేశారామె.

ఉత్కంఠభరితంగా సాగిన 'అమ్మ' ప్రెసిడెంట్ ఎన్నికల్లో తన ప్రత్యర్థి దేవన్‌పై శ్వేతా మీనన్ ఘన విజయం సాధించారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొచ్చిలో ఓటింగ్ జరగ్గా ఫలితాలను సాయంత్రమే వెల్లడించారు. ఈ అసోసియేషన్‌లో 506 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా 298 మంది మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారు. కొందరు ప్రముఖ నటులు ఈ ఓటింగ్‌కి దూరంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో శ్వేతా మీనన్ గెలిచారని ప్రకటించగానే అక్కడ హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. దీంతో 'అమ్మ' ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తొలి నటిగా ఆమె రికార్డు నెలకొల్పారు. 'అమ్మ'కు వైస్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీ ప్రియ, జాయింట్ సెక్రటరీగా కుక్కు పరమేశ్వరన్, జనరల్ సెక్రటరీగా అన్సిబా హాసన్ ఎన్నికయ్యారు.

మలయాళ సినీ ఇండస్ట్రీపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోను మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. అయితే ఈ కమిటీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంచలన నివేదిక తయారుచేసింది. మలయాళ ఇండస్ట్రీలో మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ నివేదిక స్పష్టం చేసింది. సినిమా పనులు మొదలుకాక ముందే లైంగిక వేధింపులకు పాల్పడుతు న్నట్లు అనేక మంది బాధితులు ఆరోపించి నట్లు వెల్లడించింది. దీంతో 'అమ్మ' అధ్యక్షుడిగా ఉన్న మోహన్‌లాల్‌తో పాటు కార్యవర్గం అంతా మూకుమ్మడి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలోనే 2027లో జరగాల్సిన ఎన్నికలు ఇప్పుడే నిర్వహించారు.

వివాదాస్పదన నటిగా గుర్తింపు పొందిన ఆమె గెలుస్తుందని ఎవరూ అనుకోలేదు. పైగా ఎన్నికలకు కొద్దిరోజుల ముందే ఆమెపై పోలీస్ కేస్ నమోదైంది. అయితే అన్ని అవరోధాలు దాటుకుని 'అమ్మ'కు తొలి మహిళా అధ్యక్షురాలిగా ఆమె గెలవడం ఓ చరిత్రగానే చెబుతున్నారు. ఎంజీ సోమన్, మోహన్‌లాల్, మమ్ముట్టి వంటి అగ్ర హీరోలు అధ్యక్షులుగా పనిచేసిన 'అమ్మ'కు ఇప్పుడు ఓ నటి ప్రెసిడెంట్ కావడంతో మలయాళ ఇండస్ట్రీలో చాలా మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,